క్లుప్తంగా

అనారోగ్యంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి



క్రిష్టప్ప మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి

హిందూపురం: పట్టణంలోని 8వ వార్డు శ్రీకంఠపురం వద్ద నివసిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్త క్రిష్టప్ప సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, కౌన్సిలర్ గిరి తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు విజయభాస్కర్ రెడ్డి, రామాంజి, శీనా, నరసరాజు, సచివాలయ కన్వీనర్ అశ్వర్థ, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం ఏర్పాటు

హిందూపురం: మేళాపురం ఆంజనేయస్వామి ఏకశిల విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం పూజలు ప్రారంభించారు. భారీ రాతి ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేశారు. అంతకుముందు ఆంజనేయస్వామి విగ్రహం వద్ద హోమం, కలశ స్థాపన పుణ్యావచం, నాంది, గురుప్రార్థన, మూలదేవత ప్రార్థనలు చేశారు. 13, 14 తేదీల్లోనూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలియజేశారు.

క్రికెట్ విజేత కన్నడ రక్షణ వేదిక జట్టు



విజేత జట్టుకు ట్రోఫీ అందిస్తున్న నిర్వాహకులు

పావగడ: స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో న్యూ అంజన్ క్రీడా యువక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ ప్రీమియర్ లీగ్ సీజన్-3 క్రికెట్ పోటీల్లో కన్నడ రక్షణ వేదిక జట్టు విజేతగా నిలిచింది. విజేత జట్టుకు ట్రోఫీతో పాటు రూ.2లక్షల నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో క్రీడా యువక సంఘం అధ్యక్షుడు హెచ్ తిమ్మరాజు, సభ్యులు అల్కుందరాజు, రఘు, దాదా శీనప్ప, హరీశ్, లోకేశ్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో చోళమాంబ దేవి జలధి



జలధి పూజ నిర్వహిస్తున్న భక్తులు

అమరాపురం: మండల కేంద్రం అమరాపురంలోని కోట వీధిలో చోళమాంబదేవి ఉత్సవాల్లో బాగంగా సోమవారం జలధి ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయం నుంచి ఉత్సవ విగ్రహన్ని తీసుకుని మేళా తాళాలు డప్పు వాయిద్యాలతో పుర వీధులగుండా ఊరేగింపుగా బంగారుపాళ్యం సమీపంలోని వంక వద్దకు తీసుకెళ్లారు. అక్కడ అమ్మవారికి గంగాజలంతో అభిషేకం చేశారు. అనంతరం అర్చకులు, గౌడలు గంగా జలానికి 101 ఎడలు వేసి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ప్రత్యేకంగా పూజలు చేశారు. చోళామాంబదేవికి మహా మంగళ హారతి ఇచ్చారు. అనంతరం అమ్మవారిని మధ్యాహ్నం వరకు భక్తులు దర్శించుకున్నారు. తర్వాత అమ్మవారిని మేళ తాళాలతో ఊరేగింపుగా బస్టాండు వరకు తీసుకొచ్చారు. సాయంకాలం మూల విరాట్ వద్దకు తీసుకెళ్లి అక్కడ కూర్చోబెట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఎస్ఐ జనార్ధననాయుడు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కెనరా బ్యాంకు భవనం ప్రారంభం



మాట్లాడుతున్న డీఎం రామప్రసాద్‌రెడ్డి

గుడిబండ: మండలపల్లిలో సోమవారం కెనరా బ్యాంకు నూతన భవనాన్ని, అలాగే ఏటీఎం కేంద్రాన్ని డీఎం రామప్రసాద్‌రెడ్డి, ఎల్డీఎం రమణకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మేనేజర్ ఎస్.మణికుమార్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు, మహిళలు, వ్యాపారులు, విద్యార్థులకు ఇలా అన్ని రంగాల వారికీ బ్యాంక్‌లో రుణాలు ఇస్తున్నామని తెలిపారు. రూ.30 కోట్ల నుంచి రూ.60 కోట్ల టర్నోవర్ పెరిగేలా కృషి చేసిన మేనేజర్‌ను ఎల్డీఎం ప్రశంసించారు. కార్యక్రమంలో గుడిబండ మేనేజర్ లోకనాథ్‌రెడ్డి, బ్యాంక్ మేనేజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం.. మన ఊరి సేవాలయం



రొద్దం గ్రామానికి చెందిన షాహిబాకు ఇద్దరు పిల్లలు. వారిలో ఒకరికి అమ్మఒడి ద్వారా ఏడాదికి రూ. 15 వేలు అందుతోంది. భర్త వాహన మిత్ర లబ్ధిదారుడు. ఏటా రూ.10 వేలు అందుకుంటున్నాడు. సంక్షేమ పథకాల కోసం వీరికి అవసరమైన పనులన్నీ గ్రామ సచివాలయం ద్వారానే అందుతున్నాయి. వలంటీర్ ఇంటికి వచ్చి మరీ సేవలందిస్తున్నారు.



ఎం కొత్తపల్లి సచివాలయంలో ఆధార్ నమోదు చేయిస్తున్న సిబ్బంది

మండలంలో సచివాలయ వ్యవస్థ ఇలా	
గ్రామ పంచాయతీలు	19
గ్రామ సచివాయాలు	15
మంజూరైన సచివాలయ భవనాలు	15
మంజూరైన నిధులు	రూ.7 కోట్లు
నిర్మాణం పూర్తయినవి	12
వలంటీర్ల సంఖ్య	257
గ్రామ సచివాయల సిబ్బంది	120
సచివాలయంలో అందుతున్న సేవలు	542

- గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం
- ఉన్న ఊర్లో ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు

రొద్దం: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తరువాత పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చింది. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం వైపు అడుగులు వేసింది. సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. పరిపాలన సౌలభ్యం కోసం ప్రతి 2 వేల మంది జనాభాకు ఒక గ్రామ సచివాయలం ఏర్పాటు చేసింది. ఎలాంటి ప్రభుత్వ సేవలైనా ఊరు దాటాల్సిన పని లేదు. మండలంలోని ప్రజలకు వందశాతం సంక్షేమ పథకాలు ఇంటి ముంగిటే అందుతున్నాయి.

నాడు:

టీడీపీ హయాంలో ఏ పని కావాలన్నా మండల, జిల్లా కేంద్రాలకు వెల్లాల్సిందే. దీంతో పనులన్నీ మానుకుని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. అక్కడి సిబ్బందికి ముడుపులిస్తే తప్పా చాలా పనులు జరగని పరిస్థితి.ప్రభుత్వ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి వచ్చేది.

నేడు:

వైఎస్సార్ ప్రభుత్వంలో ప్రభుత్వ సేవల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే బాధలేవు. లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితిలేదు. సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాకారమైంది. ప్రభుత్వ ఉద్యోగులు, వారి సేవలు అందుబాటులోకొచ్చాయి. ప్రభుత్వ సేవలన్నీ గంటల వ్యవధిలో ఉన్న ఊరిలో ఇంటి ముంగిటే అందుతున్నాయి.

అందుబాటులో ఉన్న సేవలు:

గ్రామ సచివాలయాల్లో ఆదాయం, కులం, జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్, పోలీస్ వెరిఫికేషన్, నో ఎర్నింగ్ సర్టిఫికెట్, సదరం దరఖాస్తులు, 1బీ అడంగల్, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు నమోదు, టైటిల్ డీడ్, డ్యాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు సర్టిఫైడ్ కాఫీ, విద్యుత్ కనెక్షన్, కేటగిరి మార్పులు, ఇంటి స్థల వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు, అన్ని రకాల పింఛన్లు, వైఎస్సార్ చేయూత, ఆసరా, కాపు నేస్తం, వైఎస్సార్ బీమా, అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న తోడు, వాహన మిత్ర తదితర 542 రకాల సేవలు ఒకేచోట అందుతున్నాయి.

మండలానికి వెళ్లే పనిలేదు



సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో మండలకేంద్రాల్లోని కార్యాలయాలకు వెళ్లాల్సిన పని తప్పింది. సంక్షేమ పథకాల కోసం వలంటీర్లే దగ్గరుండి దరఖాస్తు చేయిస్తున్నారు. నాకు వితంతు పింఛన్‌కు అర్హత వచ్చింది. వలంటీర్ వితంతు పింఛన్ దగ్గరుండి దరఖాస్తు చేయించాడు. పరిశీలన అనంతరం త్వరలోనే పింఛన్ మంజూరవుతుందని సిబ్బంది చెప్పారు.

– శివమ్మ రొద్దం

రైతు భరోసా, అమ్మ ఒడి వస్తున్నాయి



మా కుమారుడికి అమ్మ ఒడి, నా భర్తకు రైతు భరోసా వచ్చాయి. సచివాలయం ద్వారానే దరఖాస్తు చేసుకున్నాం. వెంటనే పరిశీలించి, పథకాలు మంజూరు చేశారు. సచివాలయం ద్వారా అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, ఇతర సేవలు అందడంతో మండల కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం లేకుండా పోయింది.

– లక్ష్మి, పెద్దకోడిపల్లి, రొద్దం మండలం

సమస్యలు పరిష్కరించండి



మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరిస్తున్న సమన్వయకర్త ఈరలక్కప్ప

మడకశిర: మడకశిర మున్సిపాలిటీలోని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ రంగస్వామిని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప కోరారు. సోమవారం ఆయన కమిషనర్‌ను కలిసి రోడ్డుపై అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించేలా చూడాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై దృష్టి సారించాలని కోరారు. కమిషనర్ సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పుట్ట కామప్ప, నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

హిందూపురం: స్థానిక ఆర్టీసీ డిపోలో సోమవారం 11 గంటల నుంచి 12 గంటల వరకూ డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. 9959225858 నంబర్‌కు ఫోన్ చేసి బస్సులు, రవాణా సౌకర్యం, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పుకోవచ్చన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పెనుకొండ: మహిళలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కేశవరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్2 విద్యార్థులు నారాయణమ్మ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయప్ప, హరీష్ బాబు, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి కాలనీలో టీడీపీకి ఎదురుదెబ్బ



టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానించిన సమన్వయకర్త టిఎస్.దీపిక

- టీడీపీ నుంచి 50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

హిందూపురం: వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా ఇంటి ముంగిటకే అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్ దీపిక అన్నారు. సోమవారం ఎమ్మెల్యే బాలకృష్ణ నివసిస్తున్న చౌడేశ్వరి కాలనీ వార్డులో టీడీపీకి చెందిన 50 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. 2వ వార్డు కౌన్సిలర్ రామచంద్ర ఆధ్వర్యంలో 50 రజక కుటుంబాల వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి టిఎస్.దీపిక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి గడప గడపకూ తిరిగి సమస్యలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. మా సమస్యలు కూడా పరిష్కరించారని తెలిపారు. వైఎస్సార్‌సీపీని మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహేష్ గౌడ్, మహిళా నాగమణి, మాజి కౌన్సిలర్ రామ్మూర్తి, వేణుగోపాల్, కుమార్, వరప్రసాద్ రెడ్డి, గంగాధర్, రాజశేఖర్ తదితరులుపాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని నియోజకవర్గ సమన్వయకర్త టిఎస్.దీపిక అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రహమత్‌పూర్ సచివాలయ పరిధిలో వార్డు ఇన్‌చార్జ్ ఫారుక్ ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టిఎస్.దీపికకు వార్డులో ఘన స్వాగతం లభించింది. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకెళ్లిన దీపిక.. సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. పలు సమస్యలను వార్డు వలంటీర్లు, అధికారులతో మాట్లాడి తక్షణం పరిష్కరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బాలకృష్ణకు ఎన్నికలు వస్తే కాని హిందూపురం ప్రజలు గుర్తుకు వచ్చే పరిస్థితి లేదని విమర్శించారు. ఎన్నికలు రాగానే నియోజకవర్గ ప్రజలపై ఎనలేని ప్రేమ కురిపిస్తూ కుటుంబ సభ్యులతో వస్తారని ఎద్దేవా చేశారు. రెండు మూడు రోజులు అటు ఇటూ తిరిగి ప్యాకప్ అంటూ వెళ్లిపోతారన్నారు. ఏనాడైనా మీరు ఏలా ఉన్నారని అడిగారా? మీ వీధుల్లోకి వచ్చి పలకరించారా ఒకసారి ఆలోచించుకోవాలని ప్రజలకు సూచించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు షాజహాన్, అయాబ్ బేగ్, మస్తాన్,కదీరిష్, ఆసిఫ్, ఇమ్రాన్, షంషీర్, జుబేర్ అక్రమ్, అబ్బు, సిద్దూ, అకీబ్, ఆసిఫ్, మల్లికా, ఇమ్రాన్, బండ్లపల్లి బాబా, షఫీ, హిదయితుల్లా పాల్గొన్నారు.

సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగనన్న





మాట్లాడుతున్న మంత్రి ఉషశ్రీ చరణ్, చిత్రంలో పార్లమెంట్ సమన్వయకర్త బోయ శాంతమ్మ, సమావేశానికి భారీగా హాజరైన డ్వాక్రా సంఘాల మహిళలు

- వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో మంత్రి ఉషశ్రీ చరణ్

పరిగి: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని మంత్రి, పెనుకొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం పరిగిలో వైఎస్సార్ ఆసరా మెగా చెక్కును విడుదల చేశారు. మంత్రి ఉషశ్రీచరణ్, హిందూపురం వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ సమన్వయకర్త బోయ శాంతమ్మ పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్సార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా ప్రతి పథకాన్నీ మహిళల పేరిట అమలు చేస్తున్నారన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మండలానికి మంజూరైన రూ. 8,18,45,847 కోట్ల మెగా చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందించారు.

కులమతాలకు అతీతంగా పదవులు

రాజకీయాలలో కులమతాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానాలను కల్పించి ప్రజాస్వామన్ని కాపాడిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని హిందూపురం పార్లమెంటరీ సమన్వయకర్త బోయ శాంతమ్మ తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడి వారి ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలే లక్ష్యంగా పాటుపడిన జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత, వైస్ ఎంపీపీలు వేదవతి నరసింహారెడ్డి, శకుంతలమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, కాణిపాకం ఆలయ ట్రస్టు మాజీ డైరెక్టర్ మారుతీస్వామి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, కోఆప్షన్ సభ్యుడు సలీం, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మ, లింగమ్మ, మాజీ కన్వీనర్ జయరాం, ఏపీఎం దేవానంద్ ఫిలిప్పన్, ఏట అశ్వర్థప్ప, సీసీ లక్ష్మన్న, రంగప్ప, మండల జేసీఎస్ కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల మహిళలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఖాళీ కావడం ఖాయం

మడకశిర: నియోజకవర్గంలో టీడీపీ ఖాళీ అవడం తథ్యమని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఈరలక్కప్ప అన్నారు. సోమవారం మాజీ మంత్రి నర్సేగౌడ్ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్యాంపురం గ్రామంలోని టీడీపీకి చెందిన శ్రీరామప్ప, గోవిందరాజు, ఉగ్రప్ప, పూజన్న, మూర్తి, ఈరమ్మ, రత్నమ్మ, దీపా, అశ్వత్థప్ప,ధనరాజు, చంద్రప్ప సహా 20 కుటుంబాల వారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఈరలక్కప్ప కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ జగన్ జనరంజక పాలన నచ్చి టీడీపీకి చెందిన కార్యకర్తలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. త్వరలోనే టీడీపీ మొత్తం ఖాళీ అవుతుందన్నారు. మడకశిరలో మరో మారు వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి నర్సేగౌడ్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ పుట్ట కామప్ప, రాష్ట్ర కార్యదర్శి రంగేగౌడ్, నాయకులు వెంకటరంగారెడ్డి, సత్యనారాయణ, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



ఈరలక్కప్ప ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

ఘనంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట



విరాళం అందిస్తున్న రమేష్‌గౌడ్

గోరంట్ల: మండల కేంద్రంలోని నాల్గో వార్డులో ఈడిగ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో యల్లమ్మ విగ్రహ ప్రతిష్ట సోమవారం జరిగింది. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కర్ణాక రాష్ట్రంలోని ఈడిగ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ బీసీ రమేష్‌గౌడ్ రూ. 50,116 విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులు గిరిధర్‌గౌడ, చిన్నప్పయ్య, తదితరులకు అందించారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఈడిగ సంక్షేమ సంఘం నాయకులు బుర్రా ఆదినారాయణ గౌడ, రాజుగౌడ్, రమ్మోహన్ గౌడ్, నక్కలచంద్రగౌడ్, టీచర్ నాగభూషణం గౌడ్, మేకల గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పర్యటన

రొద్దం: మండల కేంద్రంలోని రొద్దకాంబదేవి ఆలయ ఆవరణలో మంగళవారం ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని వైకేపీ పీఎం విశ్వనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ప్రారంభిస్తారన్నారు.

నేడు వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ

గోరంట్ల: మండల కేంద్రంలో వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని వైకేపీ ఏపీఎం నారాయణ, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప తెలిపారు. మండలంలోని మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలన్నారు.

సంక్షిప్త సమాచారం

భారతరత్న గ్రహీతలకు జేజేలు

హిందూపురం టౌన్: భారతదేశం గర్వించదగ్గ వ్యక్తులకు భారత ప్రభుత్వం భారతరత్నలు ప్రకటించిందని చౌళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి అన్నారు. సోమవారం స్థానిక పాఠశాల ఆవరణలో భారతరత్న పురస్కారాలు పొందిన వ్యక్తుల చిత్రపటాలను ప్రదర్శిస్తూ అభినందనలు తెలిపారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు, వ్యవసాయ, రైతు అభ్యున్నతికి కృషి చేసిన మాజీ ప్రధాన మంత్రి చౌదరి చరణ్ సింగ్, భారత హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్, బడుగు, బలహీన వర్గాల సామాజిక న్యాయం కోసం పని చేసిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి లోక్ నాయక్ కర్పూరి ఠాకూర్, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా మాజీ దేశ ఉప ప్రధాని ఎల్‌కే అద్వానీ సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ శేఖర్ రెడ్డి, సుజాత, కిరణ్ కుమార్, వెంకట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు

హిందూపురం అర్బన్: హిందూపురం రూరల్ మండలం హిందూపురం-బెంగళూరు రోడ్డులో బసనపల్లి వద్ద సోమవారం రాత్రి ప్రమాదం జరిగింది. హిందూపురం వైపు నుంచి బెంగళూరు వైపు ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఓ వ్యక్తిని బెంగళూరు వైపు నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో గాయపడిన ద్విచక్ర వాహనదారుడిని గ్రామస్తులు 108లో హిందూపురం ఆసుపత్రికి తరలించారు.

స్థానికులకు 70 శాతం ఉద్యోగాలు కల్పించండి

పెనుకొండ రూరల్: కియా పరిశ్రమలో స్థానికులకు 70శాతం ఉద్యోగాలు కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు, సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్ జీఎం శేఖర్ కోరారు. సోమవారం అమ్మవారిపల్లి వద్దనున్న కియా పరిశ్రమను ఆయన సందర్శించారు.

భూములు తిరిగిచ్చేయండి

మడకశిర: పరిశ్రమల కోసం తమ నుంచి తీసుకున్న భూములను తిరిగిచ్చేయాలని సీ కొడిగేపల్లి రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఆందోళన నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

వైభవంగా చౌడేశ్వరీదేవి రథోత్సవం

మడకశిర రూరల్: మెళవాయి సమీపంలోని చౌడేశ్వరీదేవి ఉత్సవాల్లో సోమవారం రథోత్సవ వైభవంగా జరిగింది. గంగపూజ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి రథాన్ని దేవాలయం నుంచి పెన్నయ్యబావి క్రాస్ వరకు లాగారు. భక్తులకు అన్నదానం, ప్రసాద వినియోగం చేశారు. మంగళవారం జ్యోతుల ఉత్సవాలు నిర్వహిస్తునట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

బైలాంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధరణ

రొళ్ల: బంద్రేపల్లిలో బైలాంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధరణ సోమవారం వైభవంగా నిర్వహించారు. పురాతన బైలాంజనేయ స్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన మహోత్సవం, విమాన కలశ గోపురంతో పాటు ధ్వజ స్తంభం ప్రతిష్ఠించారు. తర్వాత ఆలయ ఆవరణలో వేదపండితులు పూజా కార్యక్రమాలు నిర్వహించి మహామంగళ హారతి ఇచ్చారు. మహిళలు నియమనిష్టలతో కలశాలతో పాటు బియ్యపు పిండితో చేసిన జ్యోతులతో ఊరేగింపుగా వచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

లేపాక్షి ఆలయంలో పూజలు

లేపాక్షి: మాఘ మాసం సందర్భంగా లేపాక్షి వీరభద్రస్వామి దేవాలయంలో సోమవారం ఉదయం వీరభద్రస్వామి, పాపనాశేశ్వరుడు, రఘునాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు దీపాలను వెలిగించి ప్రసాదాలు పంపిణీ చేశారు. అభిషేకార్చనలు, తీర్థప్రసాద వినియోగాలు, మహామంగళారతి తదితర కార్యక్రమాలు చేపట్టారు.

వైభవంగా ఆలయ ప్రారంభోత్సవం

పావగడ: వెంకటమ్మనహళ్ళి సమీపంలో క్యాతగానకెరె పరిసర ప్రాంతాలలో లక్ష్మీ వెంకటరమణస్వామి, గుడ్డమయ్య స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నేత్రపర్వంగా సాగింది. హిందూపురం మౌనగిరి ఆశ్రమ బ్రహ్మ పీఠాధ్యక్షులు ఈశ్వరయ్య స్వామిజీ, ఆలయ ధర్మకర్త జి.లక్ష్మీ వెంకటరామయ్య, నివృత్త జిల్లా కలెక్టర్ దొడ్డహళ్ళి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సక్రమంగా సరఫరా చేయండి

పావగడ: వ్యవసాయ కనెక్షన్లకు విద్యుత్ సక్రమంగా సరఫరా చేయాలని తాలూకాలోని బీకే హళ్ళి, వద్రేవు రైతులు డిమాండ్ చేశారు. సోమవారం బెస్కామ్ కార్యాలయం వద్ద వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్‌లో ఓల్టేజీ వల్ల మోటార్లు కాలిపోతున్నాయన్నారు. పంటలకు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఏఈఈ కృష్ణమూర్తికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు పూజారప్ప, ఆప్ జిల్లా కార్యదర్శి రామాంజినప్ప, హనుమంతరెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆదినారాయణ

మడకశిర: ఎస్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆదినారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు ఆదినారాయణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని ఆదినారాయణ తెలిపారు.

మంత్రిని కలిసిన అమ్మవారుపల్లి గ్రామస్తులు



మంత్రిని కలిసిన అమ్మవారుపల్లి యువకులు, రాష్ట్ర వాల్మీకి, బోయ ఫెడరేషన్ చైర్మన్ రామచంద్ర, ఉప సర్పంచ్

పెనుకొండ: మంత్రి ఉషశ్రీ చరణ్‌ను అమ్మవారిపల్లి గ్రామస్తులు సోమవారం రాత్రి కలిసి కలిశారు. ఇటీవల మంత్రి మునిమడుగు పంచాయతీలోని అమ్మవారుపల్లిలో జరిగిన కార్యక్రమానికి గ్రామస్తులు గైర్హాజరయ్యారు. రాష్ట్ర వాల్మీకి, బోయ ఫెడరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, పంచాయతీ ఉపసర్పంచ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో 50 మందికి పైగా యువకులు మంత్రిని కలిశారు. వారు మాట్లాడుతూ పెనుకొండలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో కృష్ణారెడ్డి , చంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రవంత్‌కుమార్, విజయకుమార్, లక్ష్మిరెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, సునీల్‌కుమార్, దామోదర్, బాబాజాన్, సుధాకరరెడ్డి, రవీందర్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, రాజేష్, లక్ష్మణ్‌రెడ్డి, నరేష్, పవన్, హేమంత్ తదితరులున్నారు.